# ఢిల్లీ సుల్తానులు

1. ఢిల్లీ సుల్తానుల్లో మొదటివారు?

జ. బానిస వంశస్థులు

2. ఢిల్లీ సుల్తానులుగా పేరుగాంచిన వారు?

జ. బానిస వంశస్థులు, ఖిల్జీలు, తుగ్లక్‌లు, సయ్యద్‌లు, లోడీలు

3. మొట్టమొదటి ఢిల్లీ సుల్తాన్?

జ. కుతుబుద్దీన్ ఐబక్

4. ఢిల్లీ సుల్తానుల పాలనాకాలం?

జ. క్రీ.శ.1206 నుంచి క్రీ.శ.1526 వరకు

5. బానిస వంశ సుల్తాన్‌లందరిలో గొప్పవాడు?

జ. బాల్బన్

6. సుల్తాన్ పాదాలను, సింహాసనాన్ని ముద్దు పెట్టుకునే పద్ధతిని ప్రవేశపెట్టిన వాడు?

జ. బాల్బన్

7. రాచరికం దైవదత్తమనే సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టిన ఢిల్లీసుల్తాన్?

జ. బాల్బన్

8. ఖిల్జి రాజ్య స్థాపకుడు?

జ. జలాలుద్దీన్ ఖిల్జీ

9. ఇస్లాం పాలన మొదటిసారిగా దక్షిణ భారతదేశంలో ప్రవేశపెట్టిన వాడు?

జ. అల్లావుద్దీన్ ఖిల్జీ

10. అనేక గొప్ప గుణాలు కలిగిన ఢిల్లీ సుల్తాన్?

జ. మహ్మద్ బీన్ తుగ్లక్

11. ఢిల్లీ నుంచి దేవగిరికి రాజధానికి మార్చినవాడు?

జ. మహ్మద్ బీన్ తుగ్లక్

12. జాగిర్దారీ వ్యవస్థను రద్దు చేయడానికి ప్రయత్నించిన ఢిల్లీ సుల్తాన్?

జ. అల్లావుద్దీన్ ఖిల్జీ

SAKSHI

13. తుగ్లక్‌ల పాలనా అంతం కావడానికి కారణం?

జ. తైమూర్ దండయాత్ర

14. మొదటి పానిపట్టు యుద్ధంలో(క్రీ.శ.1526) బాబర్ ఎవర్ని ఓడించాడు?

జ. ఇబ్రహీం లోడి

15. ఖలీఫా ఆధిపత్యాన్ని అంగీకరించిన ఢిల్లీ సుల్తాన్?

జ. అల్లావుద్దీన్ ఖిల్జీ

16. సుల్తానులు తమ సామ్రాజ్యాన్ని ఏ విధంగా విభజించారు?

జ. ఇక్తాలు-షిక్‌లు-పరగణాలు

17. 'ఇక్తా' అధిపతి?

జ. ముక్తి

18. దివాన్-ఇ-అరిజ్ అంటే?

జ. సైనిక మంత్రి

19. సైనికులకు జీతాలిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టినవాడు?

జ. అల్లావుద్దీన్ ఖిల్జీ

20. మార్కెట్ సంస్కరణలకు పూనుకున్న ఢిల్లీ సుల్తాన్?

జ. అల్లావుద్దీన్ ఖిల్జీ

21. క్రీ.శ.1329 రాగినాణేలను ప్రవేశపెట్టిన సుల్తాన్?

జ. మహ్మద్ బీన్ తుగ్లక్

22. కాలువలను తవ్వించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడిన సుల్తాన్?

జ. ఫిరోజ్ తుగ్లక్

23. ఉలేమాల చేతిలో కీలుబొమ్మలుగా ప్రవర్తించిన సుల్తాన్‌లు?

జ. అల్లావుద్దీన్ ఖిల్జీ, మహ్మద్ బీన్ తుగ్లక్

24. ఢిల్లీ సుల్తానుల పతనం ఎవరితో ఆరంభమైంది?

జ. మహ్మద్ బీన్ తుగ్లక్

25. అద్వైత సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన వాడు?

జ. శంకరాచార్యుడు

SAKSHI

26. భక్తి ఉద్యమకారులు?

జ. మీరాబాయి(రాజస్థాన్) నామ్‌దేవ్, తుకారం(మహారాష్ట్ర)
వల్లభాచార్యులు, చైతన్యుడు (బెంగాల్) నానక్(పంజాబ్)

27. సూఫి సన్యాసులు?

జ. షేక్ మొయినుద్దీన్ చిస్తీ నిజాముద్దీన్ జాలియా మాలిక్ మహ్మద్ జైసీ

28. ఉర్దూ భాష ప్రాముఖ్యంలోకి రాకపోవడానికి కారణం?

జ. సూఫీ సన్యాసుల ప్రచార భాష కావడం

29. భక్తి ఉద్యమం తలెత్తడానికి కారణం?

జ. సూఫీ సన్యాసుల బోధనలు

30. వెండి టంకాలను ప్రవేశపెట్టిన ఢిల్లీ సుల్తాన్?

జ. ఇల్‌టుట్ మిష్

31. తూనికలు, కొలతలు ప్రవేశపెట్టిన వాడు?

జ. అల్లావుద్దీన్ ఖిల్జీ

32. పరమత సహనాన్ని బోధించిన వారు?

జ. సూఫీలు

33. మధ్య యుగ ముస్లిం కవుల్లో అగ్రగణ్యుడు?

జ. అమీర్ ఖుస్రూ

34. ఢిల్లీ సింహాసనాన్ని అధిష్టించిన మహిళా మహారాణి?

జ. రజియా సుల్తానా

35. 'చిహల్ గనీ'(40 మంది టర్కీ ప్రభువుల కూటమి)ని నిర్మూలించినవాడు?

జ. బాల్బన్

SAKSHI